

మన్ననూరులో బీఆర్ఎస్

## విస్తృత ప్రచారం

- మూడోసారి గువ్వల బాలరాజును గెలిపించి ఆశీర్వదించండి
- కోట మైసమ్మకు ప్రత్యేక పూజలు

2

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 26, అక్టోబర్ 2023 పేజీలు: 04



# పార్టీకి ప్రజలకు మధ్య వారధులు

- రేపటి ఎన్నికల్లో గెలుపు రథ సారథులు
- పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి (నేటి ఫోకస్న్యూస్)-అక్టోబర్ 25:

**పార్టీకి ప్రజలకు మధ్య** వారధులు మీరు... రేపటి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు రథ సారథులు కావాలి. మిమ్మల్ని కడుపులో పెట్టుకుని కాపాడే బాధ్యత నాది. నా గెలుపు బాధ్యత మీది. అంటూ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో మంత్రి పాలకుర్తి మండలం లోని వివిధ గ్రామాల బీఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా, వేర్వేరుగా మిగతా 2లో..



నేడు సీఎం కేసీఆర్

# ప్రజా ఆశీర్వాద సభ

- లక్ష మందితో భారీ బహిరంగ సభ
- సీఎం సభ విజయవంతం చేయండి..
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్)-చారగొండ వెంకటేష్ అక్టోబర్ 25:

నేడు అచ్చంపేట పట్టణంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలనీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని అటవీ శాఖ సమీపంలో నిర్వహించే అచ్చంపేట ప్రజా ఆశీర్వాద సభా ప్రాంగణం వద్ద విలేకరుల సమావేశం ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని అంశాలలో ప్రథమ స్థానంగా ముందుకు తీసుకు వెళుతూ దేశానికే తెలంగాణ మిగతా 2లో..

## ఎర్రబెల్లిని పాలకుర్తి నుంచి పర్వతగిరికి పంపాలి

- స్థానికులకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలి
- కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి



తొర్రూర్ (నేటి ఫోకస్న్యూస్)-అక్టోబర్ 25:

**ప్రశ్నించిన వారిపై** కేసులు పెట్టి బెదిరింపులకు గురి చేస్తున్న ఎర్రబెల్లిని ఈ ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి నుంచి పర్వతగిరికి పంపించాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి స్పష్టం చేశారు.మండలంలోని భోజ్యా తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరిన కార్యకర్తలకు ఝాన్సీ రెడ్డి కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దయలేని దయాకర్ రావు మాటలు మరోసారి నమ్మి మోసపోతే గోసపడక తప్పదని, దయాకర్ రావు జిమ్మిక్కులు, తాయిలాలకు ఆశపడితే మరో ఐదేళ్లు గోసపడక తప్పదని ఆమె అన్నారు. నియోజకవర్గంలో సరైన విద్యా వసతులు వైద్య వసతులు కరువయ్యాయని, గడిచిన 15 ఏళ్లలో దయాకర్ రావు చేసింది శూన్యమని, 30 సంవత్సరాల క్రితం నుండి తాను ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశానని, గిరిజన తండాల దుస్థితి చూస్తుంటే బాధ కలుగుతుందని ఆమె అన్నారు. ప్రజలు తమ భవిష్యత్తును మిగతా 2లో..

# పార్టీకి ప్రజలకు మధ్య వారధులు



(మొదటిపేజీ తరువాయి..)

సమావేశాలు పాలకుర్తి పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఅర్ఎస్ లాగా కోటి మంది సభ్యులుగా గల పార్టీ దేశంలో లేదు. కార్యకర్తలకు బీమా చేసి, చనిపోయిన ప్రతి కార్యకర్త కుటుంబానికి రూ.రెండు లక్షల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ బి అర్ ఎస్. అనుభవజ్ఞుడైన సీఎం కేసిఆర్ అధ్యక్షుడు, కేటీఆర్ యువ నాయకత్వం పార్టీ సొంతం. ఈ పార్టీ సభ్యులమైనందుకు మనమంతా గర్వపడాలి అన్నారు. తెలంగాణను సాధించి, బంగారు తెలంగాణ చేసి, దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత మన పార్టీ సీఎం కేసిఆర్ ది. పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రతి గడపకు చేరింది. ఇప్పుడు అవే పథకాలు మన గెలుపునకు దోహదం చేయాలి. వాటిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని ఉద్బోధించారు. గ్రామానికి 50 మంది కార్యకర్తలను, వారి కుటుంబాలను అభివృద్ధి చేసే బాధ్యత నాది. మీరు నన్ను విజయ తీరాలకు చేర్చే బాధ్యత తీసుకోవాలి అని మంత్రి చెప్పారు. గ్రామాలకు జరగాల్సిన అభివృద్ధిని చర్చించారు. ఎన్నికల తర్వాత అవన్నీ చేస్తామని హామీ ఇచ్చారు.



# మన్ననూరులో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి
(నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్ అక్టోబర్ 25:

అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సర్పంచ్ శ్రీరామ్ నాయక్ ఆధ్వర్యంలో మార్నింగ్ వాక్ లో భాగంగా ఇంటింటి ప్రచారం ముమ్మరంగా చేపట్టారు. బుధవారం ముందుగా గ్రామంలో ఉన్న కోటగురుచు దగ్గర గ్రామ దేవతకు కొబ్బరికాయలు కొట్టి బిఆర్ఎస్ పార్టీ నుండి ప్రచారం చేపట్టారు. గ్రామంలో ప్రతి గడప గడప తిరిగి కారు గుర్తుకే ఓటేసి మరోసారి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హ్యాట్రిక్ విజయంతో గెలిపించాలని ఓటర్లను కోరారు. యంగ్ అండ్ డైనమిక్ నాయకుడు గువ్వల బాలరాజు అభివృద్ధి జరుగుతుందని, అలాంటి నాయకుడు వల్లనే రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఓట్లర్లకు వివరించారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న క్రమంలో అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎంతో మేలు చేకూరిందన్నారు. రాష్ట్రంలో, అచ్చంపేటలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రతి గడప గడప తిరుగుతూ ముమ్మర ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పోలం సతీష్, నాయకులు కప్పెర నిరంజన్, మంతటి రమణ, జనార్ధన్, వెంకటేష్, పురుషోత్తంలతో పాటు పాల్గొన్నారు.









# నేడు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్రం అగ్రగామిగా నిలిపిన ముందుచూపున్న ప్రజానాయకుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అచ్చంపేటకు వస్తున్న సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గం నుండి ప్రజలు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు, కూల సంఘాల నాయకులు, రైతులు, మేధావులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గువ్వల పిలుపునిచ్చారు. అచ్చంపేట ప్రాంతానికి సాగునీరే లక్ష్యంగా ముందడుగు వేసి సాగునీటి ప్రాజెక్టుల కోసం ఈనెల 10వ. తేదీన శంకుస్థాపన మహోత్సవాన్ని తన చేతుల మీదుగా నిర్వహించడం జరిగిందని తెలిపాడు. నేడు ఉదయం 10 గంటలకు ప్రజలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మరియు కుటుంబ సభ్యులు అందరూ సభా ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు. అచ్చంపేట నియోజకవర్గంలో నాడు బీడు భూములుగా ఉన్న పంట పొలాలు నేడు తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత నియోజకవర్గం లో ఉప్పునుంతల, బల్మూరు, లింగాల, అచ్చంపేట మండలాలకు కృష్ణమ్మ నీళ్లను అందించిన ఘనత డిఆర్ఎస్ ప్రభుత్వానిదని ధీమా వ్యక్తం చేశాడు. నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు అచ్చంపేట ప్రజలకు సేవ చేస్తానని మరోసారి గుర్తు చేశారు. ఉమ్మడి అమ్రాబాద్ మండలానికి సాగునీరు అందించడమే తన ఏకైక లక్ష్యం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. నేడు జరగబోయే ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు 80 వేల నుండి లక్ష వరకు ప్రజలను తరలించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులను కోరారు. ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగే విధంగా ఈ బహిరంగ సమావేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మెన్ తులసీరామ్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పులిజాల రమేష్, కౌన్సిలర్లు, నాయకులు గోపాల్ నాయక్, రహామత్, హామీద్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎర్రబెల్లిని పాలకుర్తి నుంచి పర్వతగిరికి పంపాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఆలోచించుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. అధికారం ఎప్పుడు శాశ్వతం కాదని, దయాకర్ రావు బెదిరింపులకు అధికార పార్టీ బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన పనిలేదని, అండగా ఉంటూ అందరినీ కాపాడుకుంటానని కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. మంత్రి ఎర్రబెల్లి కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు పెట్టి బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి గెలవాలని చూస్తున్నాడన్నారు. ఎన్నికల్లో స్థానికులకు అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మహిళా నాయకురాలు మాలోతు సునీత, రెడ్డి కుంట తండా సర్పంచ్ జగ్గా నాయక్ పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

◆ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి ◆ జిల్లా ఎన్నికల అధికారి కె.శశాంక



**మహబూబాబాద్ (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 25:**
అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాల పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి జిల్లాలోని కార్పొరేషన్, వివిధ మండలాల ఎన్నికల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ నియమనిబంధనల కనుగుణంగా పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్తు, సీసీ కెమెరాలు,ఇతర మౌలిక వసతులను త్వరగా పూర్తి చేయాలని, పూర్తయిన పనుల యొక్క నివేదికను తెలుపాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అన్నారు. పట్టణాలలో అయితే మునిసిపల్ కమిషనర్లు, రూరల్ ప్రాంతాల్లో మండల అభివృద్ధి అధికారులు పనులు పూర్తిచేసేందుకు ఎన్.ఆర్.ఈ.జి.ఎస్, జి.పి నిధుల ద్వారా పనులు పూర్తి చేసి బి.ఎల్.ఓ ల ద్వారా బి.ఎల్.ఓ యాప్ లో ఈ నెలాఖరులోగా నివేదికలను పొందుపరచాలని



అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ రమాదేవి, మహబూబాబాద్, తొర్రూర్ ఆర్డీఓ లు ఎల్.అలివేలు, నరసింహా రావు, మున్సిపాల్ కమిషనర్లు, విద్యుత్ అధికారులు, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి సురేష్, వివిధ మండలాల అభివృద్ధి అధికారులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్ పాల్గొన్నారు.

# జిల్లాలో ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలి

◆ జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్ (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 25:**
ఎన్నికల నియమ నిబంధనలు ఖచ్చితంగా అమలు జరిగేలా ఎన్నికల ప్రత్యేక నోడల్ అధికారులు ప్రతీ అంశాన్ని పరిగణలోకి తీసుకుని ఎన్నికల కోడ్ ఉల్లంఘన పాల్పడకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శశాంక ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు పై ఎన్నికల ప్రత్యేక నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఏదైనా సందేహాలు ఉన్నట్లయితే అట్టి విషయాన్ని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సీ.విజిల్ ద్వారా వచ్చిన సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కారం చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.రాజకీయ పార్టీలు ప్రచారంలో భాగంగా ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ అనుమతులతో కూడిన ప్రచార సామాగ్రి, పంపిణీ చేసే కరపత్రాలతో ప్రచారం నిర్వహించాలని అందుకు విరుద్ధంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు వ్యవహరించినట్లైతే అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజకీయ పార్టీల ముఖ్య నేతలు, అభ్యర్థులు, ఎన్నికల ప్రచార సమావేశాలను ఫీల్డ్ లెవల్ సర్వేయలెన్స్ అధికారులు సమావేశానికి సంబంధించిన ఖర్చును అంచనా వేసేందుకు ప్రతీ అంశాన్ని వీడియో తీసి రికార్డు చేసి భద్రపరచాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలలో, పోలింగ్ కేంద్రాలలో ఉన్న శిలాఫలకాల పై ప్రజాప్రతినిధులకు సంబంధించిన ఫోటోలు, వివరాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ అధికారులు ప్రణాళికా బద్ధంగా పనిచేసి ఎన్నికల నియమావలిని అనుసరిస్తూ ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్ డి.ఎస్.పి టి.సత్యనారాయణ, మహబూబాబాద్, తొర్రూరు ఆర్వో లు అలివేలు, నరసింహరావు, ఎం.సి.సి.నోడల్ అధికారి నర్మద, వివిధ మండలాల ఎన్నికల నోడల్ అధికారులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు

◆ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

**తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 25:**
ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.మండలంలోని పెద్ద మంగ్యా తండాకు చెందిన 70 మంది వివిధ పార్టీల కార్యకర్తలు సర్పంచ్ జాటోతు శారదా రమేష్ ఆధ్వర్యంలో పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. రాష్ట్ర మంత్రి దయాకర్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు అందరు మీ ఇండ్ల ముందుకు వస్తారని.. 60 ఏండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు చేసి చూపెడుతామని ఎన్నో మాయ మాటలు చెబుతారన్నారు. ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మి గోసపడొద్దన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు, ఆ తర్వాత పరిస్థితుల్లో మార్పును గ్రహించుకోవాలన్నారు. బీఆర్ఎస్ పటిష్టతకు పాటుపడే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాల పాలనలో అన్యాయానికి గురైన తెలంగాణ.. తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే అక్కడ కేసీఆర్ ఉండాలని.. ఇక్కడ పాలకుర్తిలో దయన్న ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు కుర్ర శ్రీనివాస్, ఉప సర్పంచ్ తుకారాం, గ్రామ అధ్యక్షుడు లచ్చిరాం, పీఏసీఎస్ డైరెక్టర్ టీకూ నాయక్, నాయకులు రాకేష్, దేవేందర్, యాకూబ్, రమేష్, శ్రావణ్, ప్రవీణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# హైద్లాపూర్‌లో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై ఇంటింటి ప్రచారం

**ఉమ్మడి మెదక్ ప్రతినిధి (భామిని రఘుపతి)-నేటి ఫోకస్ న్యూస్:**
సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం మునిపల్లి మండల్ ఈరోజు మునిపల్లి మండలం హైద్లాపూర్ గ్రామంలో మన ప్రియతమ నాయకులు శాశ్వత అహ్వానితులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల అనుసరం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను హైద్లాపూరు గ్రామ ప్రజలకు ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకు అర్థం అయే విధంగా ప్రతి ఆడబిడ్డకు, ప్రతి స్త్రీలకు, విద్యార్థులకు, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు వాగ్దానాలను వివరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్,మాజీ ఎంపీపీ రాంరెడ్డి,పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన తండాలో వైభవంగా
# దసరా సంబరాలు

- జ్యోత్య నాయక్ తండాలో దసరా సంబరాల వెల్లువ
- ఆరాధ్య దైవమైన గిరిజనుల కులదేవతకు ప్రత్యేక పూజలు

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, అక్టోబర్ 25:**

గత నాలుగు రోజుల నుండి అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం జ్యోత్య నాయక్ తండలో దసరా పండుగను ఆరాధ్య దైవమైన గిరిజన కుల దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పూజలు చేశారు. ఈనెల 23 వ. తేదీ నుండి శుక్రవారం 27వ. తేదీ వరకు వివిధ సంప్రదాయతో నృత్యాలు చేయడం జరిగింది. 23న. తుల్జా భవాని అమ్మవారిని గ్రామ పెద్ద ఇంటికి తీసుకెళ్ళి కృష్ణ జలాలు, పాలతో అమ్మవారిని శుద్ధి చేసి గ్రామంలో ఊరేగింపు చేస్తారు. అదేవిధంగా అమ్మవారిని గ్రామపస్తాలందరూ కలిసి నైవేద్యము మరియు యాటలతో పూజించి వారి మొక్కులను పూర్తి చేస్తారు. బుధవారం ఉదయము మీట్ పూజతో తుల్జా భవాని అమ్మవారికి, కట్న కానుకలు సమర్పించి పూజను నిర్వహిస్తారు, బంజారాల సంప్రదాయ నృత్యాలతో అమ్మవారి ముందు ఆడుతూ నృత్యాలు చేస్తారు. అదే రోజు తుల్జా భవాని అమ్మవారి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. గురువారము మైరియమ్మ అమ్మవారిని గ్రామస్తులందరూ కలిసి జెండాలు మోస్తూ అమ్మవారికి పూజలు చేసి రాత్రి నిద్ర లేకుండా అమ్మవారి ముందు గిరిజన నృత్యాల వేస్తారు. ఈ దసరా పండుగ సందర్భంగా చుట్ట బంధువులు గ్రామానికి చేరుకోవడంతో మంచి పండుగ వాతావరణం నెలకొన్నది. అన్న









తమ్ముళ్లు, అక్క చెల్లెలు, బావ బామ్మర్దులు, ప్రతి ఒక్కరూ ఒక్కచోట కలుసుకోవడం పట్ల పండుగ వాతావరణం నెలకొంది.

---

# అరు గ్యారంటీలతో ప్రజల్లోకి కాంగ్రెస్

- ఇచ్చిన వాగ్దానాలు నెరవేరకుంటే మమ్మల్ని నిలదీయండి
- గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు విస్తృత ప్రచారం



**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 25:**

కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన 6 గ్యారంటీ స్కీములు పకడ్బందీ ప్రణాళికలతో మేనిఫెస్టోను విడుదల చేసిందని మండల కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రహీం అన్నారు. ప్రస్తుతం రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణులు ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. బుధవారం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో ఇంటింటి ప్రచారంలో ఓటరు దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓట్లకు సూచించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో అన్నివరగాలో ప్రజలను నట్టేట ముంచారని వాళ్లు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గారెంటీ స్కీములు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని సందర్భంగా తెలిపారు. స్కీములు అమలు కాని వెడల మమ్ములను నిలదీయండి అంటూ అందుకు సంబంధించి బాండ్ పేపర్ రాసిస్తామని హెూటల్ రకు చెబుతు ముమ్మర ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ టీసీ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా అధ్యక్షుడు సంభు వెంకటరమణ పార్టీ నేతలు గంగాజి, రెహమాన్, శివాజీ, సైదులు గ్రామ అధ్యక్షుడు తుల్జా నాయక్, మండలి లోకనాథం ములు కలిసి గ్రామంలో ఐదు జట్లుగా విడిపోయి ముమ్మరంగా గడపగడపకు ప్రచారం చేపట్టారు.



---

## పోలింగ్ విధులకు సిబ్బంది నియామక ప్రక్రియ
# వేగవంతం చేయాలి: కలెక్టర్

**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 25:**



రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ విధులకు సిబ్బంది నియామక ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కె.శశాంక, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి పోలింగ్ కు ఎన్నికల సిబ్బంది నియామకానికి కసరత్తు విధులను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఉద్యోగ, ఉపాధ్యాయల వివరాల సేకరణ ప్రక్రియ పై సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల మానవ వనరుల నోడల్ అధికారులు ఇప్పటికే అన్ని శాఖలకు ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాలు ఇవ్వాల్సిందిగా ప్రత్యేకంగా రూపొందించిన నమూనా పత్రం జారీ చేయగా అన్ని విభాగాలలో సమాచార సేకరణ ప్రక్రియతో కూడిన నివేదికను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో 539 పోలింగ్ కేంద్రాలకు గాను 2,156 మంది సిబ్బంది అవసరమని అంచనా కావున మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలకు తగ్గట్టుగా ఎన్నికల సిబ్బందిని సమకూర్చుకోవడానికి ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో ఒకరు పీవో, ఒకరు ఏపీవో, ఇరువురు పోలింగ్ క్లర్క్‌లు విధులు నిర్వహించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రాల వారీగా విధుల కేటాయింపు, స్థానికులు, స్థానికేతరులు, సొంత నియోజకవర్గం తదితర వివరాల సేకరణ ప్రక్రియ పూర్తి చేసి ప్రత్యేక ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి,ఎలక్షన్ మ్యాన్‌పవర్ , నోడల్ అధికారి సుబ్బారావు, ట్రైనింగ్ నోడల్ అధికారి సూర్యనారాయణ, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్, ఎలక్షన్ డి.టి లు, ఎన్. ఐ.సి.అధికారులు, తదితరులు పాల్గొన్నారు.